News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :33 | ఖమ్మం | ఆదివారం, మార్చి 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## డీలిమిటేషన్ 25 ఏండ్లు వాయిదా వేయాలె

పునర్విభజన చేస్తే.. సౌత్‌కు 33% సీట్లు ఉండాలి

ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది

న్యాయబద్ధమైన డీలిమిటేషన్ కోసం పోరాడుదాం

- సౌత్ తోపాటు కొన్ని నార్త్ స్టేట్స్ కు అన్యాయం
- తెలంగాణ రూపాయి వెళ్తే కేంద్రం ఇస్తున్నది 42 పైసలే
- చెన్నయ్ లో జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో సీఎం రేవంత్
- ఈ దేశం ఎవరి సొత్తూ కాదు.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు
- సౌత్ స్టేట్స్ తీవ్రంగా నష్టపోతాయి : తమిళనాడు సీఎం స్టాలిన్

వివరాలు 2లో..



## సింగిల్‌గానే పవర్‌లోకి వస్తం

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌దే అధికారం

వివరాలు 2లో..



- తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు.
- రాష్ట్రంలో ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేవన్న కేసీఆర్
- ఇప్పుడు అదే తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్య

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు



తన ఎర్రవల్లి ఫాంహౌస్ లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. ఏపీ రాజకీయాలపై కీలకమైన కామెంట్స్ చేశా రు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు లేకుండా ఉండి ఉంటే.. జగనే గెలిచేవా డని.. ఆ మూడు పార్టీలు కలవటం వల్లే చంద్రబా బు గెలిచాడంటూ వ్యాఖ్యానించా రు. తెలం గాణలో పొత్తులపై జరుగుతున్న ప్రచా రం.. కార్యకర్తల డౌట్స్ కు క్లారిటీ ఇచ్చా రు కేసీఆర్. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పొత్తు కుంటాయి అని.. బీజేపీ పార్టీకి బీఆర్ఎస్

వివరాలు 2లో..

## మ్యాచ్ టికెట్ల దందా..

ఉప్పల్ మెట్రో వద్ద బ్లాక్‌లో అమ్మకం

- నేడు సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్
- నిమిషాల వ్యవధిలో అమ్ముడుపోయిన టికెట్లు
- డిమాండ్ ఎక్కువగా ఉండడంతో బ్లాక్ లో అమ్ముతున్న యువకుడు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో భాగంగా ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్ శనివారం ప్రారంభం కాగా ఆదివారం జరిగే రెండో మ్యాచ్ కోసం ఇరు జట్ల అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించాలని ఆశపడుతున్నారు. ఈ మ్యాచ్ టికెట్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో విక్రయించగా నిమిషాల వ్యవధిలో అమ్ముడయ్యాయి. చాలా మంది అభిమానులు టికెట్లు దొరకక నిరాశకు గురయ్యారు. ఈ డిమాండ్ ను సొమ్ముచేసుకునేందుకు టికెట్లు దక్కించుకున్న కొంత మంది కేటుగాళు వాటిని బ్లాక్ లో అమ్ముతున్నారు.

వివరాలు 2లో..

## ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదు

చెన్నైలో డీఎంకే సమావేశానికి హాజరైన అనంతరం కేటీఆర్



- పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపు
- దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్షను చూపిస్తోందన్న కేటీఆర్
- జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్న కేటీఆర్

వివరాలు 2లో..

## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



- ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష
- కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు

వివరాలు 2లో..

## డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే.. అవన్నీ అపోహలే



డీలిమిటేషన్‌కు వ్యతిరే కంగా తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావే శంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని.. కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ అపోహలు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..



## బెయిల్‌పై పోసాని విడుదల

జైలు నుంచి బయటకు వచ్చిన పోసాని కృష్ణమురళి

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- రెండు వారాలకు ఒకసారి సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలని ఆదేశం
- పోసానికి జైలు బయట స్వాగతం పలికిన అంబటి రాంబాబు

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- డీలిమిటేషన్ ప్రక్రియ గురించి మోదీకి జగన్ లేఖ
- జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్
- దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని విన్నపం



డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కారణంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల

వివరాలు 2లో..

# డీలిమిటేషన్ 25 ఏండ్లు వాయిదా వేయాలె

చెన్నయ్: డీలిమిటేషన్ ప్రక్రియను మరో పాతికేండ్ల పాటు వాయిదా వేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక వేళ తప్పనిసరిగా చేయాల్సి వస్తే దక్షిణాది రాష్ట్రాలకు మొత్తం లోక్ సభ సీట్లలో 33% ఉండేలా చూడాలని అన్నారు. న్యాయబద్ధమైన డీలిమిటేషన్ కోసం సమిష్టిగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఇవాళ చెన్నయ్ లోని హొటల్ ఐటీసీ చోళలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్‌పై మనమంతా బీజేపీని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుందని, ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదన్నారు. గతంలో వాజ్‌పేయి లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేశారని, ఇప్పుడు మోడీ కూడా అదే పని చేయాలన్నారు. కేంద్ర నిధుల్లో దక్షిణాది రాష్ట్రాలకు నిధుల్లో సరైన వాటా రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్థిక అభివృద్ధి జీడీపీ, ఉద్యోగ కల్పనతో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నాయన్నారు. దేశానికి దక్షిణాది రాష్ట్రాలు ఇచ్చేది ఎక్కువ మనకు తిరిగి వచ్చేది తక్కువ అని అన్నారు. పన్నుల రూపంలో తెలంగాణ నుంచి వెళ్లే రూపాయికి కేంద్రం తిరిగి ఇచ్చేది కేవలం 42 పైసలు మాత్రమే అని చెప్పారు. బీహార్ రాష్ట్రం రూపాయి చెల్లిస్తే ఆరు రూపాయలు కేంద్రం ఇస్తోందని చెప్పారు. యూపీ కూడా రూపాయి పన్నులు కట్టి రెండు రూపాయలు తీసుకుంటోందని అన్నారు. ఈ అసమానతలు ఇంకా పెరిగే అవకాశం ఉందని, లోక్‌సభ స్థానాల పెంపును మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలని కోరారు.

**దక్షిణాది బలహీన పడుతుంది**

జనాభా నియంత్రణ పాటించిన కారణంగా దక్షిణాది తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. న్యాయమైన డీలిమిటేషన్ సాధించే వరకు ఐక్యంగా ఉండి పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. డీలిమిటేషన్‌కు తాము వ్యతిరేకం కాదని.. న్యాయబద్ధంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టాలనే తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. జనాభా ఆధారంగా పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా నిరసనలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలను అణచివేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

చంద్రబాబు, మమత డుమ్మా

చెన్నయ్ లో జరిగిన అఖిలపక్ష సమావేశానికి ఎన్డీఏలో భాగస్వామిగా

ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గైర్హాజరయ్యారు. జగన్ కూడా సమావేశానికి వెళ్లలేదు. ఆయన లేఖ రాశారు. బీజేడీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సమావేశానికి హాజరు కాలేదు. ఆయన వర్చువల్ గా సమావేశానికి హాజరయ్యారు. జనాభా ప్రాతిదికన డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. టీడీపీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు సైతం మీటింగ్ కు దూరంగా ఉండటం గమనార్హం.

**తెలంగాణ నుంచి ఆరుగురు**

చెన్నయ్ లో జరిగిన సమావేశానికి తెలంగాణ నుంచి ఆరుగురు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్,

ఎంపీ మల్లు రవి కాంగ్రెస్ తరఫున హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బీ వినోద్ కుమార్ సమావేశానికి వెళ్లారు. పంజాబ్, కేరళ రాష్ట్రాల సీఎంలు భగవంత్‌మాన్, పినరయ్ విజయన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్స్ట్ పవర్ మనదే.. ఒక్కో కార్యకర్త ఒక్కో కేసీఆర్ కావాలి

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని నుంచి పాదయాత్రతో కేసీఆర్ ఫాంహౌస్‌కు చేరుకున్నారు. ఫాంహౌస్‌లో పాదయాత్ర చేసిన బృందంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయని, తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు అదే తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్?దేనని.. సింగిల్?గానే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం (మార్చి 22) ఎర్రవల్లి ఫామ్?హౌస్?లో రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణాని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు తెలంగాణలో ఎటువంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని విమర్శించారు. ఆనాడు ప్రధాని మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు

వేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకి ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసిందని.. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారని పేర్కొన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవారే కాదన్నారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్?లా తయారు కావాలని.. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది.. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ మేనిఫెస్టోలో పెట్టకున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్?దని అన్నారు.

# బెయిల్‌పై పోసాని విడుదల

సినీ నటుడు, వైకాపా మాజీ నే%ఖు%త పోసాని కృష్ణమురళి శనివారం గుంటూరు జిల్లా జైలు నుంచి షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యారు. సీఎం చంద్రబాబు ఫొటోలను మార్ఫింగ్ చేసి, ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కూడా దుర్భాషలాడుతూ గతంలో పోసాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో శుక్రవారం జడ్జి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. శనివారం ఉదయం ఆయన విడుదల కావాల్సి ఉన్నా సకాలంలో జామీను ఇవ్వకపోవడంతో ఆలస్యమైంది.

రూ.2 లక్షల విలువతో ఇద్దరు వ్యక్తులు జామీను ఇవ్వడంతో సాయంత్రం జైలు నుంచి విడుదలయ్యారు. ఆయన్ని మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైకాపా నాయకులు పరామర్శించారు.

# తెలంగాణలో బీజేపీకి కొత్త అధ్యక్షుడు రానున్నారు

తెలంగాణ రాష్ట్రానికి త్వరలో కొత్త బీజేపీ అధ్యక్షుడు రాను న్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. అయి తే, ఈ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేది రాష్ట్ర కమిటీనా లేక జాతీ య నాయకత్వమా అని ఆయన ప్రశ్నించారు. కొత్త అధ్య క్షుడిని రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే ఆయన రబ్బర్ స్టాంపుగానే ఉం టారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఒక అధ్యక్షుడు తన సొంత గ్రూపును తయారు చేసుకొని పార్టీకి చాలా నష్టం చేశారని ఆయన ఆరోపించారు. కొత్త పార్టీ అధ్యక్షుడు కూడా అదే విధంగా గ్రూపిజానికి పాల్పడితే పార్టీకి నష్టం జరుగుతుందని రాజాసింగ్ అన్నారు. ప్రస్తుతం మంచి నాయకుల చేతులను కట్టిపడేశారని ఆయన విమర్శించారు. సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కొత్త అధ్యక్షుడు ముఖ్యమంత్రితో రహస్య చర్చలు నిర్వహించవద్దని ఆయన సూచించారు.సీనియర్ నేతలు, కార్యకర్తల మనసులోని మాటనే తాను బయటపెడు తున్నానని రాజాసింగ్ అన్నారు. పార్టీ నేతలకు చెప్పాలి గానీ మీడియా ముందుకు వెళ్లవద్దని కొందరు చెబుతున్నారని, కానీ పార్టీ పెద్దల దృష్టికి తెచ్చినా పట్టించుకోకపోవడం వల్లే ప్రజల ముందుకు రావాల్సి వచ్చిందని ఆయన అన్నారు. సీనియర్ నాయకులను బీజేపీ గుర్తించడం లేదని ఆయన విమర్శించారు. నామినేటెడ్ పోస్టులను సీనియర్ నేతలకు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.

# : 'హత్య' సినిమాపై వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ ఫిర్యాదు.. ఐదుగురిపై కేసు నమోదు.. ఒకరి అరెస్ట్

- వివేకా హత్య కేసులో రెండో ముద్దాయిగా ఉన్న సునీల్ యాదవ్
- 'హత్య' సినిమాలో తనను, తన తల్లిని అవమానించేలా సీన్లు పెట్టారని ఫిర్యాదు
- సినిమా దర్శకుడు, నిర్మాత, రచయితలపై కేసు నమోదు
- 'వైఎస్ అవినాష్‌రెడ్డి అన్న యూత్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్ కుమార్ అరెస్ట్

'హత్య' సినిమాలో తనను, తన తల్లిని అవమానించేలా సన్నివేశాలు చిత్రీకరించారంటూ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రెండో నిందితుడు సునీల్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మూడు రోజుల క్రితం కడపలో ఎస్పీని కలిసి ఇదే అంశంపై ఫిర్యాదు చేసిన సునీల్ యాదవ్.. నిన్న వేకువజామున తల్లితో కలిసి పులివెందుల పోలీస్ స్టేషన్‌కు వెళ్లి డీఎస్పీ మురళీ నాయక్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదుపై 'హత్య' సినిమా డైరెక్టర్, నిర్మాత, రచయితలను నిందితులుగా చేర్చారు. ఈ సినిమాలోని సన్నివేశాలను 'వైఎస్ అవినాష్‌రెడ్డి అన్న యూత్' పేరుతో వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసి వైరల్ చేసినట్టు సునీల్ యాదవ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఆ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్ కుమార్‌ను ఈ కేసులో మొదటి ముద్దాయిగా చేర్చగా, వైసీపీ కడప సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌ను రెండో ముద్దాయిగా చేర్చారు. మరికొందరిపైనా కేసు నమోదు చేశారు. అనంతరం శనివారం మధ్యాహ్నం పవన్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కడప సైబర్ క్రైం స్టేషన్‌లో విచారణ అనంతరం పులివెందులకు తరలించారు. కాగా, వివేకా హత్య కేసులో అరెస్ట్ అయిన సునీల్ యాదవ్ 39 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

# నేను పవన్ కల్యాణ్ అభిమానిని అని చెప్పినా ర్యాగింగ్ చేశారు: ఎంపీ బైరెడ్డి శబరి

- ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచర్లలో కార్యక్రమం
- ఆసక్తికర అంశం వెల్లడించిన ఎంపీ శబరి
- జనసైనికులు గట్టివారన్న పవన్



నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పవన్ కల్యాణ్ అభిమానుల గురించి ఆసక్తికర అంశం వెల్లడించారు. కర్నూలు జిల్లా పూడిచర్లలో జరిగిన ఒక సభలో ఆమె మాట్లాడుతూ, తాను ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ అభిమానుల నుంచి తనకు రాగింగ్ అనుభవం ఎదురైందని గుర్తు చేసుకున్నారు. "నేను ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో అడుగుపెట్టినప్పుడు, సీనియర్లు నా ఫేవరెట్ హీరో ఎవరు అని అడిగారు. నేను పవన్ కల్యాణ్ అని చెప్పగానే, సుమారు 100 మంది నన్ను చుట్టుముట్టారు. పవన్ కల్యాణ్ అభిమానులం మేం.... నువ్వేంటి? అన్నారు. ఆ తరువాత సంవత్సరం వరకు నేను పవన్ కల్యాణ్ పేరు ఎత్తలేదు" అని ఆమె సరదాగా అన్నారు.

జనసైనికులు నిజంగా చాలా గట్టివారని, వారు తెగించి పనిచేసి కూటమికి అఖండ విజయాన్ని అందించారని శబరి కొనియాడారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... జనసైనికులు గట్టివారని కితాబిచ్చారు. కష్ట సమయంలో మీరు నిలబడ్డారు, మమ్మల్ని నిలబెట్టారు అని కొనియాడారు. మీరు బలం ఇవ్వడం వల్లే 175కి 164 సీట్లు, 21 పార్లమెంట్ సీట్లు గెలవగలిగామని అన్నారు. ఇది సామాన్యమైన విజయం కాదని, దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేసిందని పేర్కొన్నారు. మీలాంటి కమిట్ మెంట్ ఉన్న వ్యక్తులు, యువత లేకపోతే ఈ విజయం సాధ్యమయ్యేది కాదని పవన్ అన్నారు. ఈ విజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలది, యువతది, మహిళలది అని స్పష్టం చేశారు.

## ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదు

- మొదటి పేజి తరువాయి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని, డీలిమిటేషన్‌ను ప్రశ్నించని పక్షంలో చరిత్ర తమను క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని రాష్ట్రాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్ కారణంగా తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ విధానాన్ని అవలంబిస్తే అనేక నష్టాలు జరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉందని అన్నారు.

## డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే.. అవన్నీ అపోహలే

- మొదటి పేజి తరువాయి

బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్, డీఎంకేపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని.. అందుకే భయంతో బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని అన్నారు. ప్రతిపక్షాలు రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట కుట్ర చేస్తున్నాయని.. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొడుతున్నాయని నిప్పులు చెరిగారు. సౌత్ ఇండియాపై ప్రధాని మోడీకి ప్రత్యేక ప్రేమ ఉందని.. డీలిమిటేషన్ ద్వారా ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రానికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం (మార్చి 22) చెన్నైలో దక్షిణ రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేరళ సీఎం పినరయి విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ సీఎం భగంత్ సింగ్ మాన్, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు హజరయ్యారు. మరో 25 ఏళ్ల వరకు డీలిమిటేషన్ చేయవద్దని ఈ సమావేశంలో తీర్మానించారు. ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. కుటుంబ నియంత్రణను స్ట్రిక్ట్?గా అమలు చేసిన సౌత్ ఇండియాకు అన్యాయం జరుగుతోందని అన్ని పార్టీలు ముక్తకంఠంతో చెప్పాయి. అలాగే.. నెక్స్ట్ జేఏసీ మీటింగ్?ను తెలంగాణ రాజధాని హైదరాబాద్?లో నిర్వహించాలని ప్రతిపాదించారు.

## మ్యాచ్ టికెట్ల దందా..

- మొదటి పేజి తరువాయి

టికెట్ల కోసం ఉప్పల్ స్టేడియానికి వచ్చి వెళుతున్న వారికి అధిక ధరలకు అమ్మజూపుతున్నారు. శనివారం ఉప్పల్ మెట్రో వద్ద భరద్వాజ్ అనే యువకుడు బ్లాక్ లో టికెట్లు అమ్ముతున్నాడని సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. భదద్వాజ్ ను అరెస్ట్ చేసి, అతడి వద్ద ఉన్న నాలుగు టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. భరద్వాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు

- మొదటి పేజి తరువాయి

పార్టీ బీ టీం అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న రాద్ధాంతంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పొత్తులు అన్ని సమయాల్లో కలిసిరావని.. బెల్లం ఉన్న దగ్గరకే ఈగల వస్తాయంటూ వ్యాఖ్యానించారు కేసీఆర్. గత ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ, ఏపీ జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఉండి ఓడిపోయాయి. ఈ రెండు పార్టీలు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాయి. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ, ఏపీలో జగన్ వైసీపీ పార్టీలు సింగిల్ గానే పోటీ చేశాయి.. పొత్తు లేకుండా.. ఈ క్రమంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేయటం ఆసక్తిగా మారాయి.

## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

:రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆర్థిక శాఖలో నెలకొన్న పరిస్థితులపై ఆయన చర్చించారు. కేంద్ర ప్రాయో జిత పథకాలు, కేంద్రం నుంచి రావలసిన నిధులపై అధికారులతో సమీక్షించారు. కేంద్రంలోని వివిధ శాఖల నుంచి రావలసిన నిధులు సత్వరం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి, నిధులు సకాలంలో విడుదల అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచిం చారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఐదు శాఖల నిధులు రా వాల్సి ఉందని అధికారులు తెలియజేశారు. కేంద్రంతో సంప్రదిం పులు

జరిపి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులు రాబట్టాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- మొదటి పేజి తరువాయి

భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని... అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు. పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

## రెడ్డిపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, దుబ్బాక ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, చొరవతో



**మార్చి 22 ( సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల్, రెడ్డి పల్లి గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ 60,000 చెక్ పంపిణీ కార్యక్రమం

చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంద సురేష్ . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను వారి తండ్రి మందసత్యం కు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నాశెన్న నర్సింహ ఉపాధ్యక్షులు తిగుళ్ల రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు మరియు జ్ఞానేశ్వర్ సీనియర్ నాయకులు ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎండి నసీరుద్దీన్ శంభుని నారాయణ మంద రాజులు చాకలి పాండు గంట్యాల శ్రీనివాస్ తాళ్లపల్లి ప్రవీణ్, చౌదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.

- గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి సమక్షంలో ఆర్థిక సహాయం అందజేసినారు.

ఇటీవల అనారోగ్యం కారణం వలన కొలిచేలిమి గంగమ్మ గారు స్వర్గస్తులయ్యారు, కొలిచేల్మి అంజయ్య యాదయ్య, కుమారులు వాళ్ళ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయము చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేగల అంజయ్య యాదవ్,పన్నాల మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి ,దొడ్డి బిక్షపతి,వంగాల కుమార్,ఈరపాక నర్సింహా,ఈరపాక సుధాకర్,కొలిచేలిమి యాదయ్య,మన్నెం ప్రభాకర్రెడ్డి, వడ్డెబోయిన మీనయ్య,వడ్ల కొండ లాలయ్య,మన్నెం సిద్దిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి కంచరపాలెం ట్రాఫిక్ సీఐ దాశరథి



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అదేవిధంగా వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ దాశరథి పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించని హెల్మెట్ లేకుండా రాకపోకలు సాగిస్తున్న వారికి మారియట్ హెూటల్ రామన్న కాలనీ దరి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనచోదకులు తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని చాలామంది హెల్మెట్ ధరించేటప్పుడు వాటికి ఉన్న క్లిప్పులను తప్పనిసరిగా పెట్టు కోవాలన్నారు. క్లిప్పులు పెట్టుకో క పోవడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ఊడిపోయి తలకు బలమైన గాయాలు అవుతున్నాయని గుర్తు చేశారు.త్రిబుల్ రైడింగ్, రాంగ్రూట్ ప్రయాణం చేయరాదని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైన ర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచిం చారు. కారు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ముందు సీటులో కూర్చునేవారు విధిగా సీటు బెల్టు పెట్టుకో వాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో ఫోన్లలో మాట్లాడరాదని స్పష్టం చేశారు. రోడ్డు దాటే పాదచారులు ఫోన్లలో మాట్లాడడం చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. రెడ్సిగ్నల్ జం పింగ్ చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కోరారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు జిబ్రా క్రాసింగ్ లైన్లో రోడ్లు దాటాల న్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ కాలనీ, లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ తల్లి జాతర...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,** ఉగాది పండగ రోజున జరిగే జాతర కు గ్రామ పంచాయతీ నుండి ఏర్పాట్లు చేయాలనీ కోరుతూ... భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ శ్రీనివాస్ రావుకి ఆహ్వాన పత్రిక అందజేసిన బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్... ముత్యాలమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు గోసుల శ్రీనివాస్. రామకృష్ణ. గణేష్. బి ఆర్ ఎస్ నాయకులు రామకృష్ణ. ప్రదీప్. తదితరులు ఉన్నారు.

# 35 వ వార్డ్ లో గ్రామసభ పి -4 సర్వ్యే ఏర్పాటు

- మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన విల్లూరి భాస్కరరావు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షిణ నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ రాష్ట్ర చైర్మన్ సీత%శీ% రాజు సుధాకర్ ఆదేశాలతో

35 వ వార్డ్ లో గ్రామసభ పి -4. సర్వ్యే ఏర్పాటు మీటింగ్ కు ముఖ్యఅతిథిగా విల్లూరి భాస్కరరావు 35 వ వార్డ్ కార్పొరేటర్ జివిఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ అలాగే 35 వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ బొత్స రామిరెడ్డి విచ్చేయడం జరిగినది కార్యక్రమంలో విల్లూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసే సంక్షేమ కార్యక్రమాల్ని సంక్షేమ పథకాలని అనుసంధానం చేయాలి అంటే గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రేషన్ కార్డులో తప్పిదాలను సరిచేసి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించాలని ప్రజాస్వామ్యంలో సమగ్ర పరిపాలన సమాన పరిపాలన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని నారా చంద్రబాబునాయుడు ఆలోచనలను కలలను ప్రతి ప్రభుత్వ అధికారి దగ్గరుండి విధులు నిర్వహించాలని కోరడం మాట్లాడడం జరిగినది కార్యక్రమంలో 35వ వార్డ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగినది.

## విల్లూరి భాస్కర్ రావు చేతుల మీదుగా 500 మందికి అన్నదాన కార్యక్రమం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో బౌడర రోడ్డు పూర్ణ మార్కెట్ సమీపంలో సుమారు 500 మందికి మహా అన్నదాన కార్యక్రమం అన్నదాత మూర్తి ధన సహాయంతో ఏర్పాటు చేయడం జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35 వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విచ్చేసి వారి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగినది. అలాగే వారు మాట్లాడుతూ ఈ కాలంలో ప్రస్తుత కాలంలో మన కోసం కాకుండా పరుల కోసం మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి పదిమందికి కడుపు నిండాలని ఒక మంచి ఆలోచన తో మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన మూర్తి ని అభినందిస్తూ రాబోయే రోజుల్లో ఇటువంటి మహా అన్నదాన కార్యక్రమాలు ఆయన ఎన్నో చేయాలని అందుకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కూడా ఉంటాయని అన్ని దానాల కన్నా అన్నదానమే చాలా గొప్ప అని చెప్పి మాట్లాడడం జరిగినది కార్యక్రమంలో వార్డ్ టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## నేడే కళాకారులకు జిల్లాస్థాయి అవార్డులు

### కళా ప్రవీణ 2025 పురస్కారాలు

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** విశాఖపట్నం కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశాఖ జిల్లాలోని అత్యంత ప్రతిభ కనబరిచిన కళాకారులకు కళా ప్రవీణ 20 25 పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు కే జనార్ధన్, పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం వి జేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను ఎంపిక చేసి సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నట్లుతెలిపారు.విభిన్న కళా రంగాలకు చెందిన కళాకారులు సుమారు 2000 మంది ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారన్నారు. కళాకారుల్లో ఐక్యతను పెంపొందించేందుకు వనభోజన మహెూత్సవాలు, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాలు గత పదేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు సహకారంతో ఆదివారం అవార్డులు అందుకుంటున్న వారిలో జబర్దస్త్ సత్తిపండు,ప్రముఖ పౌరాణిక నటులు కే.సత్య నాయుడు, హాస్య కళా రంగంలో అనేక రికార్డులు నెలకొల్పిన ఇమంది ఈశ్వరరావు, పద్మ విభూషణ్ వెంకట చినసత్యం శిష్యుడు డాక్టర్. లలిత కుమార్ గుప్తా



, ప్రముఖ కొరియోగ్రాఫర్ వాసుదేవరావు,సీనియర్ గిటారిస్ట్ డేనియల్, ఇంద్రజాలికుడు అక్తర్ హుస్సేన్, అంతర్జాతీయ జానపద నృత్య కళాకారిణి ఎన్.జోషిత,సీనియర్ మిమిక్రీ ఆర్టిస్ట్ మల్లవరపు చిరంజీవి, సీనియర్ సింగర్ అనపర్తి సునీత, యువ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఆర్. జీవన కిరణ్మయి, మాత కళాపీఠం పల్లి నాగభూషణం, ఆధ్యాత్మిక సేవకుడు కొండ్రు రామారావు, క్రియేటివ్ ఆర్టిస్ట్ డి. శ్రీనివాసరావు, భవదీయం ఆలయ సేవల ట్రస్ట్ కోలాట కళా కారిణి పాకలపాటి ధనలక్ష్మి లు వున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ డైరెక్టర్ యాదకుమార్, నంది అవార్డు గ్రహీత ఎం. శివజ్యోతి, ఈటీవీ పాడుతా తీయగా ఫెమ్ కీబోర్డ్ ప్లేయర్ మనోహర్ ప్రసాద్, ధనునుజయ పట్నాయక్, కే. రమణారావులు పాల్గున్నారు.

## ప్రముఖ సంఘ సేవకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** యువజన నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు ద్రోణం రాజు. శ్రీవాత్సవ పుట్టినరోజు వేడుకలను వివేకా నంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ముందుగా గోమాత లక్ష్మీకి అరటి పండ్లను పెట్టి, గోమాత ఆశీస్సులను తీసుకున్నారు. భగవంతునికి దీపారాధన చేసి, అనంతరం తాతగారైన సత్యనారాయణ కి, తండ్రి శ్రీనివాస్ చిత్రపటానికి నమస్కారం చేశారు. వివేకానంద సంస్థ మహిళా సభ్యులు వాత్సవ కి చిత్రపటాన్ని అందజేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివేకానంద వృద్ధాశ్రమంలో గల ఆశ్రమ వాసులకు చీరలను, సంస్థ ట్యూషన్ విద్యార్థులకు చాక్లెట్లను అందించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ్ మాట్లాడుతూ, వివేకానంద సంస్థ అంటే మా తాత కి, మా నాన్నగారికి ఎంతో అభిమానమని, వారిని ఆదర్శంగా తీసుకొని వివేకానంద సంస్థకు నా సహాయం, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, వివేకానంద సంస్థ నిర్వహిస్తున్న సేవలు చాలా గొప్పవని కొనియాడారు, ఆ సేవలలో నేను కూడా భాగస్వామ్యం కావడం ఆనందంగా భావిస్తున్నాను అని, ఈ సందర్భంగా వివేకానంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు భానోజీ రావు, అప్పలకొండ, %ూ%. శ్రీనివాస్ మరియు మహిళా సభ్యులు ఉమాదేవి, సుజాత, రత్న, సావిత్రి మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సూచన బోర్డులు




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** ట్రాఫిక్ ను సూచనలు తెలియజేసే సూచన బోర్డను. సీఐ అమ్మినాయుడు సిరిపురంలో ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలో రద్దీగావున్న ప్రాంతా ల్లోట్రామా కేర్ సెంటర్ల సమాచారం బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వ్యక్తులను సమీపంలో గల హాస్పిటల్స్ తరలించుటకు, దగ్గరలో హాస్పిటల్ సమాచారం అవి ప్రమాద స్థలం నుండి ఎంత దూరంలో ఉన్నాయనే సూచనలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ ఫోన్ నెంబర్లు ప్రమాదం జరిగినప్పుడు సంప్రదించవలసిన అధికారుల ఫోన్ నెంబర్లు తదితర సమాచారం బోర్డోవుంచినట్టు తెలిపారు. ప్రజలకు కావల్సిన సమాచారం తోపాటు పోన్ నెంబర్లు కూడా బోర్డుపై వుంచామన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఈ బోర్డ ఆధారంగా పోలీసులకు సమాచారం ఇవ్వడం సులభమౌతుందన్నారు.

## వాల్మీకి సంఘం వారిచే ఎల్. భాస్కర్ కు సత్కారం



**పలమనేరు మార్చి 22 సి కె న్యూస్:** పలమనేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్.భాస్కర్ ను, పలమనేరులో వారి ఆఫీస్ నందు, వాల్మీకి సంఘం నాయకులు సత్కరించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని, కాలేజీ రోజుల్లోనే, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి లో భాగస్వాముడై, అనేక కార్యక్రమాలు చేశారని, ఆంధ్రప్రదేశ్ లోనే గాక, తెలంగాణ, తమిళనాడు ఢిల్లీ, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో విఆర్పిఎస్ గొంతుకు వినిపించారని, ఆనాటి రక్షణ మంత్రి భూటాసింగును కూడా మీటింగ్ కు పిలిచి, ఆయన ముందు తమ గొంతుక వినిపించాడని, చాలా మంది ఉన్న పలమనేర్ బార్ అసోసియేషన్ లో, ఎల్.భాస్కర్ ను, ఈ పదవి వరించడం వెనుక ఆయన కృషి, సామరస్య ధోరణి, కలుపుగోలుతనం ఉండబట్టే ,ఈరోజు ఈ పదవి వచ్చిందని, ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎల్ భాస్కర్ మాట్లాడుతూ...నాపై ఇంత అభిమానం చూపిస్తున్న వారందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని, నా శక్తివంచన లేకుండా బార్ అసోసియేషన్ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటానని ఈ సందర్భంగా ఎల్. భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు %ఎ౯ూ% రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దాల నాగరాజు, మాజీ సర్పంచులు ఓ. గంగప్ప, చలపతి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, పొట్టగానిపల్లి నగేష్, ముత్తుకూరు సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ టీచర్ రెడ్డెప్ప, ముదరంపల్లి గణపతి, గంగవరం బాలాజీ, దామోదర్, మార్జెపల్లి రెడ్డెప్ప, టి. ఎన్. బాలాజీ, రొంటకుంట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయోద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం!

- మతసామరస్యం వర్ధిల్లాలంటూ నినదిద్దాం.
- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా సెమినార్...
- భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలి.
- భారత దేశం గొప్ప మేధావిని కోల్పోయింది- ఎస్ ఎఫ్ ఐ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు, భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావులను దేశం కోల్పోయిందని మాజీ డివైఎఫ్ఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు శరత్ బాబు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,సంగ్ర భూపేందర్ అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు , బండారు శరత్ బాబు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు,సంగ్ర భూపేందర్ హాజరై తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం విద్యార్థులు ఉద్దేశించి లిబండారు శరత్ బాబు మాట్లాడుతూ. విద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014 లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు.

సంగ్ర భూపేందర్ మాట్లాడుతూ.. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారతదేశంలోని విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం(ఎన్ ఈ పి -2020) అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాము , ప్రేమ్, సందీప్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 22,**సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు శనివారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మన సంస్థ సి,ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాల ను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "17" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయి లో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి శనివారం వరకు కొత్తగూడెం ఏరియాలో 638 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లి దండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్య నారాయణ రాజు, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా మనుగడ కాపాడాలి నిర్వాసితుల కు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో సింగరేణి సీఎం డి ఎన్ బలరాంకి,
- జిఎం కో ఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభానికి వినతి పత్రాలు అందజేత.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**మణుగూరు ఏరియా మనుగడ కై మణుగూరు ఓసి విస్తరణ అడ్డంకులు తొలగించాలని నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, సింగరేణి పరిరక్షణ కు కొత్త గనులు ప్రారంభించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో వారి సహకారంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కి , జిఎం కోఆర్డినేషన్ సయ్యద్ మెహబూబ్ సుభానికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ యాభై సంవత్సరాల చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా కొత్త బొగ్గు గనులు ప్రారంభించక పోవడం ఉన్న గనులకు విస్తరణ అనుమతులలో జాప్యం వెరసి మణుగూరు ఏరియా మనుగడనే ప్రశ్నార్థకంలో పడిందన్నారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించి మణుగూరు ఓ సి విస్తరణకు అడ్డంకులు తొలగించాలని మరికొన్ని కొత్త గనులు ప్రారంభించాలని తద్వారా మణుగూరు పూర్వ వైభవం సంతరించు కోవడంతో పాటు మణుగూరు ఏరియా డిపెండెంట్ లకు కూడా ఇక్కడే పోస్టింగ్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగంలో కూడా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్తగా ప్రారంభించాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని ఆయన ఎండిని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎండి సానుకూలంగా స్పందించినందు కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలిసిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు బి జనప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎం సురేందర్ రెడ్డి, పి జయపాల్ రెడ్డి, అడపా స్వామి (తాతబ్బాయి) తూపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్.
- సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై జనరల్ బాడీ సమావేశం ఈవో కి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భద్రాచలం గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించని నేపథ్యంలో పట్టణం లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం లో ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇచ్చే అరకొర జీతాలు కూడా సమయానికి రాకపోవడం వల్ల అనేక చోట్ల అప్పులు చేసి ఇప్పుడు అప్పులు కూడా పుట్టే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై అధికారులు ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. అలాగే ఈ పెండింగ్ వేతనాలు విడుదల తోపాటు గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని పెన్షన్లు మంజూరు చేయాలని ఏజె రమేష్ కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమం పథకాలన్నీ కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ వేతనాలు విడుదల చేయకపోతే ఏప్రిల్ 2వ తేదీ నుంచి అనివార్యంగా కార్మికులు సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమాని కి గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి అధ్యక్షత వహించగా పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, చందు, శ్రీనివాస్, చెన్నకేశవులు, సాయి ,ప్రేమ్ కుమార్, లక్ష్మణ్ , వరరాజు ,మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కత్తి శీను, ఆదినారాయణ ,కృష్ణ ,భాను ,విజయ ,పీ రమ్య, అనసూయ, అనేకమంది కార్మికులు పాల్గొన్నారు

## న్యాయ అవగాహన సదస్సు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం స్థానిక మండల పరిషత్ హై స్కూల్ నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు మరియు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆధారిటీ చైర్మన్ వి. శివ నాయక్ మాట్లాడుతూ వివిధ చట్టాల కోసం గ్రామస్తులకు, విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాధ్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపు లో మోరంపల్లి బంజరు ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొని, రోగులను పరీక్షించి మెజిస్ట్రేట్ శివ నాయక్ తో మందులు పంపిణీ చేసారు. పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్, పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం బార్ అసోసియన్ న్యాయవాదులు ముత్యాల కిషోర్, పామరాజు తిరుమలరావు, భజన సతీష్, భాషం శారద, సంధ్య, సాధనపల్లి సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ......, అధ్యాపక బృందం, బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఉబ్బల రమేష్, పోలీస్ సిబ్బంది, అంజనాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట.

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.
- కొత్వాల నాయకత్వంలో రేవంత్ రెడ్డి, భట్టి, తుమ్మల, పొంగులేటి ల ఫ్లెక్సీకి పాలాభిషేకం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

ఇటీవల తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో 305000 రూపాయల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతాంగానికి పెద్దపీటలి వేయడాన్ని హర్షిస్తూ శనివారం, పాల్వంచ మండలం జగన్నాధపురం లో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి 24439 కోట్లు, నీటిపారుదలకు 23373 కోట్లు, రైతుభరోసాకు 18000 కోట్లు కేటాయించడం పట్ల పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షలు ఒకే దఫా రుణమాఫీ, రైతులు పండించిన సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలకు రాష్ట్ర రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని కొత్వాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాలోత్ నందా నాయక్, ఆర్ టి ఎ మెంబెర్ బాదార్ల జోషి కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకట నారాయణ, బానోత్ బాలాజీ, కాపర్తి వెంకటాచారి, దార చిరంజీవి, వుండేటి శాంతివర్ధన్, డిష్ నాగేశ్వరరావు, జాటోత్ లక్ష్మణ్, చిన్న రాములు, ధర్మపురి ప్రసాద్, బానోత్ కుమార్, జే ప్రసాద్, మాలు భరత్, ఎం వీరభద్రం, తోట రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి.

- 23 భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్ వర్ధంతిని జయప్రదం చేయండి.
- పి డి యస్ యూ నూతన డివిజన్ కమిటీ ఎంపిక.
- పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**
భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం సాయి డిగ్ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ జీవిత పాఠ్యాంశాన్ని మరణ సందేశాన్ని విద్యార్థుల్లో కి తీసుకొని వెళ్లేందుకు పి డి యస్ యూ ఆధ్వర్యంలో బునిగల శివప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వాని కి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వ విద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం డివిజన్ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీతో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ప్రమాణస్వీకారం చేయించారు. భద్రాచలం నూతన డివిజన్ కమిటీ ఎన్నిక మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కార్యదర్శి..దండుగుల రామ్ చరణ్ డివిజన్ అధ్యక్షుడు. ఎం. భూమిక డివిజన్ సహాయ కార్యదర్శి కే. అక్షయ్ కుమార్ డివిజన్ ఉపాధ్యక్షుడు, పండు కోశాధికారి ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు

# రెండో రోజుతో ముగిసిన సమైక్యతాసదస్సు




**పలమనేరు మార్చి 22 సి కె న్యూస్:** భాగవతము, భక్తి, తాత్వికత, సామాజికత అనే అంశంపై, పలమనేరు ఎస్ వి సి ఆర్ డిగ్రీ కాలేజ్ నందు, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో, ఈ సదస్సు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా, రెండవ రోజు సమాపన ఉత్సవానికి, యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి విచ్చేసిన ఆచార్యులు, ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...పోతన లాంటి గొప్ప కవి తెలుగు గడ్డపై పుట్టడం తెలుగు ప్రజల అదృష్టం అని, తెలిపారు. మనిషికి సత్యం, దయ గుణాలు చాలా అవసరం అని తెలిపారు. స్వర్గ ,నరకాలు లేవని, అవి కేవలం మనిషిలో ఉంటాయని తెలియజేశారు. నేను, నువ్వు అనే భావాలను విడిచి పెట్టినప్పుడు మాత్రమే ,జీవితం ఉన్నతంగా ఉంటుందని, ఈ భేద భావాల గురించి విపులంగా తెలుసుకోవాలంటే, పోతన భాగవతం చదవాలని, తెలిపారు. 555 బ్రహ్మ సూత్రాలు భాగవతంలో ఉన్నాయని, వాటిని చదవాలని తెలిపారు. ప్రశ్నించే స్వభావం, ధిక్కరించే స్వభావాన్ని ప్రహ్లాదుడి నుండి నేర్చుకోవచ్చు అని, తెలియజేశారు. అట్లాగే, భాగవతంలోని, వైరి భక్తులను గురించి తెలియజేశారు. మనిషికి ఓర్పు చాలా అవసరమని, త్రికరణశుద్ధిగా, భక్తి పూర్వకంగా దేవుని ప్రార్థిస్తూ...ఉండాలని తెలియజేశారు. జన్మకు అర్థం,పరమార్థాలను గురించి భాగవతం చదివితే అర్థమవుతుందని తెలిపారు. యజ్ఞం అంటే ప్రతిఫలం ఆశించకుండా చేసే ఓ మహత్కార్యమని, అలాంటి యజ్ఞాల గురించి భాగవతంలో ఉన్నాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేషులు మాట్లాడుతూ....వైరుధ్యాలు లేని సమాజం ఉండదు. అలాంటి వైరుధ్యాలను సాహిత్యం చిత్రీకరిస్తుందని తెలిపారు.

అలాగే విశిష్ట అతిథి మాట్లాడుతూ.... కాలానుగుణంగా సాహిత్యం పుడుతుందని ,భాగవతంలో గొప్ప రాజనీతిజ్ఞత, పరిపాలన దక్షులు ఉన్నారని, చరిత్ర చెబుతుందని తెలిపారు.

సంచాలకులు డాక్టర్ ఈ వాసు మాట్లాడుతూ ....భారత, రామాయణ ,భాగవతాలను పాశ్చాత్య దేశాలు చదువుకుంటూ అనుసరించే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు .
ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.





- స్వచ్ఛంద సంస్థలు అధికారులకు సహకరించాలి.
- భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**వచ్చేనెల 06, 07వ తేదీలలో జరిగే శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు అధికారుల తో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.
శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలంలో స్వచ్ఛంద సంస్థలు మరియు అధికారులతో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణం తిలకించడానికి తప్పకుండా కుటుంబ సభ్యుల తో వస్తారని అందుకు ఆర్డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీరు మజ్జిగ పాకెట్లు సరఫరా చేస్తున్నారని అందుకు స్వచ్ఛంద సంస్థలు మీరు ఈ అధికారులకు సహకరించి మీ సంస్థ ద్వారా వాటర్ పాకెట్లు మజ్జిగ పాకెట్లు భక్తులందరికీ అందే విధంగా చూడాలని ఏ ఒక్క భక్తుడు అసౌకర్యాన్ని గురికాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉన్నందున ఎక్కువ శాతం మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా వాలంటీర్స్ ని నియమించి అందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన అన్నారు. భక్తులు కళ్యాణం తిలకించేటప్పుడు తప్పనిసరిగా సెక్టార్లలో కూడా మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు అందేలా సంబంధిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు మంచి నీరు సరఫరా చేసే వాలంటీర్లకు ప్రతి సెక్టార్ కు వెళ్లడానికి గుర్తింపు కార్డులు అందిస్తామని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భక్తులకు మన ఇంటి మనసులు లెక్క భావించి సహకరించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, ఎస్ ఐ విజయలక్ష్మి, దామోదర్ రావు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్ అందజేత





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి 22:**చౌటుప్పల్ మండల కేంద్రం ఆరెగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామానికి చెందిన యువకులు కొత్త వెంకట యాదవ్ ఆధ్వర్యంలో ఆరెగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ వార్త అనేక పోరాటాలు చేశారని, పిన్నవయసులోనే భగత్ సింగ్ మృతి చెందారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆయన స్వాతంత్ర పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. విద్యార్థులు పది వార్షిక పరీక్షల్లో చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్త వెంకట యాదవ్, పిశాచి శేఖర్ రెడ్డి, నూకల చంద్రశేఖర్ యాదవ్, నూకల సాయి యాదవ్, నూకల శివ యాదవ్, నందగిరి శ్రావణ్, నందగిరి మదన్, నందగిరి కార్తీక్,నందగిరి ప్రేమ్, ఉయ్యాల సచిన్, జొక్కల సాయి, తేజ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్లేకర్ నర్సింగ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**నర్సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్**



**సీ కే న్యూస్** కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కామ్లేకర్ నర్సింగ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నర్సింగ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, ఒక క్రమశిక్షణ గలిగిన కార్యకర్తను పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట స్థానిక మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, జగన్ రెడ్డి, లక్ష్మయ్య, నరేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# సామాన్య ప్రజలకు తీసుకొని అందుబాటులోకి తేవాలి...

- చంతనే గోదావరి ఉన్న ప్రజలకు ఇసుక కష్టాలు తప్పడం లేదు...
- జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలి...
- భారత రాష్ట్ర సమితి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అవసరాలకు పేదలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని..చెంతనే గోదావరి ఉన్న భద్రాచలం పట్టణ ప్రజలకు ఇసుక అందని ద్రాక్షగా తయారైందని పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు... ఈ సందర్భంగా భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉందని చెబుతూనే అక్రమార్కులకు అండగా ఉంటుందని జిల్లాలో అక్రమంగా వాగులు గోదావరి నుండి ఇసుకను సరఫరా చేసుకుంటూ పేదలకు ఇవ్వకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సామాన్య మధ్యతరగతి ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని.. కనీసం ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు భవనాలకు కూడా ఇసుక అందించని దుర్మార్గ స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.. ప్రత్యేక జీవో తీసుకువచ్చి భద్రాచలం పట్టణంలో పాటు గ్రామాల్లో స్థానిక అవసరాలకు పనులకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.. నియోజకవర్గ సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు,సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, అంబటి కర్ర కృష్ణ, అయినాలా రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, దానియేలు ప్రదీప్ కొల్లిపాక శివ, రావూరి రవి కిరణ్, ఇమంది నాగేశ్వరరావు, ప్రియాంక, రాహుల్,కుందూరు అప్పారావు తదితరులు ఉన్నారు

# బూర్గుల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త తండ్రి పోలె జంగయ్య అనారోగ్యంతో మృతి

**మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 22:** ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నర్సింలు తండ్రి పోలె జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సహాయాన్ని స్థానిక బీఆర్ఎస్ శ్రేణుల ద్వారా కుటుంబ సభ్యులకు పంపించారు.

# మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి.

- అధికారులు పట్టించుకోవడం లేదు.
- స్థానిక ఎమ్మెల్యే వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి అని ప్రజల ఆవేదన.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉదయం సుమారుగా 9 గంటల సమయంలో కునపురి బాలమ్మ భర్త మల్లయ్య కోతులు దాడి చేసి విపరీతంగా కరవడం జరిగింది, వలిగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ప్రాథమిక చికిత్స అనంతరం భువనగిరి ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించడం జరిగింది. వయసు 53 సంవత్సరాలు , గ్రామంలో ఎన్నిసార్లు చెప్పినా గ్రామపంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడంలేదని బాధితులు పేర్కొన్నారు.

## ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశకు చేరుకున్నాయి.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 22,** ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశకు చేరుకున్నాయని మిగిలిన పనులు అతి త్వరలో పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం ఐ టి డి ఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం లో పూర్తిచేసిన పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియమును అన్ని రకాల కళాఖండాల తో చూపరులకు ప్రతిబింబించేలా తయారు చేయడం జరిగిందని, చిన్నారులకు బోటింగ్ కొరకు ఏర్పాటు చేసిన కొలను పూర్తి చేయడం జరిగిందని, దాని చుట్టూ చేపలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను చిత్రీకరిస్తున్నామని, గిరిజనులకు సంబంధించిన ఆచార వ్యవహారాలు పండుగలు మరియు వారి ఆరాధ్య దేవతలకు సంబంధించిన దేవతల విగ్రహాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన చరిత్ర తెగల వారిగా వేయిస్తున్నామని, రెండు మూడు రోజుల్లో మ్యూజియం కు సంబంధించిన కళాఖండాలను ఫోటో షూట్ ద్వారా చిత్రీకరించడం జరుగుతుందని తద్వారా పర్యాటకులకు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతకు ముందు మానుభూతులు చెరువు దగ్గర నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏసి ఎం ఓ రమణయ్య డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, ఏపీవో పవర్ వేణు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ వారి వ్యక్తిగత ప్రమాద బీమా పథకం సద్వినియం చేసుకోండి

భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 22:** సంతాపూర్ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ వారి వ్యక్తిగత ప్రమాద బీమా పథకం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బీమా పథకం నేను తీసుకున్నాను అలాగే అందరు తీసుకోవాలని కోరడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. వారు వారి కుటుంబ సభ్యులకు కోల్పోతున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేకపోవడం ఎన్నో ఇబ్బందులు పడుతుండడం మనం చూస్తూనే ఉన్నాం కావున ఈ బీమా పథకం ప్రతి ఒక్కరు తీసుకొని కుటుంబానికి అండదండగా ఉండాలని కోరడం జరిగింది కేవలం సంవత్సరానికి 500 చెల్లిస్తే 10 లక్షల బీమా వర్తిస్తుందని తెలియజేయడం జరిగింది, పోస్ట్ ఆఫీస్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్తూ వారికి అవగాహన కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్ట్ శాఖ వారు, గ్రామస్తులు పాల్గొని ఇన్సూరెన్స్లను చేయించుకోవడం జరుగుతుంది. సంతాపూర్ గ్రామ ఒకటే కాకుండా ఈ పాలసీలు భారతదేశంలో ఎక్కడైనా చేసుకోవచ్చని ఎవరికైనా వర్తిస్తుందని తెలియజేయడం జరిగింది

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘన స్వాగతం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ



**వేములపల్లి మార్చి 22 (సీకే న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ మొదటిసారిగా మిర్యాలగూడ నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా శనివారం వేములపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతుందన్నారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జానారెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి, స్కైలాబ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 22,** సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి,పి) మరియు ( పి ఏ, డబ్ల్యు ) కొప్పుల వెంకటేశ్వర్లు తమ అధికార పరిటాల భాగంగా శనివారం మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసారు. జనరల్ మేనేజర్ కార్యాలయం లో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 2024-25 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలని, అలాగే వేసవికాలం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా డైరెక్టర్ (పి, పి) పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా మణుగూరు ఏరియాలో విచ్చేయగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఘన స్వాగతం పలికారు. వివిధ విభాగాతిపతుల తో కలిసి శాలువాతో సన్మానించారు.

అనంతరం డైరెక్టర్ (పి,పి) మరియు (పి ఏ, డబ్ల్యు) కొప్పుల వెంకటేశ్వర్లు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి ఓ సీ -2 గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటాని కి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తి కి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతూ ఉంది. కావున, సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 2024-25 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరము లో శనివారం నాటికే 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించడం ఎంతో అభినందనీయం. సమిష్టి కృషితో ఈ ఘనతకు కారకులైన పికేఓసి-2 ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు మరియు యూనియన్ల ప్రతినిధులకు డైరెక్టర్ (పి,పి) మరియు (పి ఏ, డబ్ల్యు) కే .వెంకటేశ్వర్లు "అభినంధనలు" తెలియజేస్తూ... ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజులలో మరిన్ని రికార్డులను అధిగమించి నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదక లక్ష్యాలను నాణ్యతా ప్రమాణాలతో, రక్షణతో సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు , ప్రాజెక్ట్ అధికారి పికేఓసిర టి. లక్ష్మీపతి గౌడ్ , ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు, డిజిఎం(ఎఫ్,ఏ) ఎం. అనురాధా , డా. శేషగిరి , డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్, డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు భక్తులు సహకరించండి ఆలయ కమిటీ

- చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ
- శ్రీ సీతారామ కళ్యాణానికి 5,116 రూపాయల విరాళం అందజేసిన కంతాల మంజుల
- దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాబోయే శ్రీరామ నవమి వేడుకలకు దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని అందుకు దాతలు, భక్తులు సహకరించాలని కోరారు. వచ్చే నెల 6న నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణానికి తమ వంతుగా ఫరూక్ నగర్ కు చెందిన కంతాల మంజుల 5,116 రూపాయలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా పలువురు భక్తులు తమవంతుగా విరాళాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీది రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "రోటరీ' ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు ...!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,** ఈసారి జరిగే శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం రోటరీ క్లబ్ తరఫున మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్నట్లు భద్రాచలం రోటరీ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. భద్రాచలంలో శనివారం ఆర్డీవో అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల తో నిర్వహించిన సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ ప్రస్తుత క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శ్రీరామనవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ రోటరీ సంస్థ తరఫున 12,000 చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేసి తామే వంతు సేవ చేస్తామని ఆర్డిఓకు తెలిపారు. రోటరీ క్లబ్ తరఫున గత 15 సంవత్సరాల నుండి శ్రీరామనవమి కి మజ్జిగ ప్యాకెట్లు మరియు ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తున్నామని ఆర్డిఓ కి తెలియజేశారు.

## చేగుంట తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీవో



**మార్చ్ 22, ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ తాసిల్దార్ కార్యాలయాన్ని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు, అనంతరం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్ లను, ధరణి అప్లికేషన్లను, తనిఖీ చేశారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం కార్యాలయంలో ఉన్న అన్ని రిజిస్టర్ లను జాగ్రత్తగా పెట్టి, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ , డిప్యూటీ తాసిల్దార్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, సూపర్వైజర్, శ్రీనివాస్, ఆపరేటర్ ప్రవీణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోదావరి దాటించి బూర్గంపాడు మీదుగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,** బూర్గంపాడు శివారులో 60 లక్షల విలువ గల 121 కేజీల గంజాయిని బూర్గంపాడు పోలీసులు పట్టుకున్నారు. సారపాక , బొమ్మనపల్లి, టేకులపల్లి, పోలిపాక కు చెందిన 9 మంది యువకులు ఒడిశా నుంచి గంజాయి తెచ్చి భద్రాచలం పక్కన గల ఏపీ లోని కూనవరం మండలం పాలిపాక గ్రామంలో ఉంచారు. భద్రాచలం లోని చెక్ పోస్ట్ వద్ద నాలుగు గంటల పాటు వాహన తనిఖీలు జరుగుతున్న నేపథ్యంలో పోలిపాక నుంచి గోదావరి అవతల ఒడ్డుకు గంజాయి తరలించి సులభంగా పారిపోవడానికి ప్రయత్నించారు. అక్కడ నుంచి గంజాయి కారులో ఎక్కించి బూర్గంపాడు మీదుగా వెళుతుండగా పోలీసులు పట్టు కున్నారు. 09 మందిలో ఏడుగురు పారిపోగా, ఇద్దరు యువకులను అరెస్టు చేశారు.

## క్వారీ ఒకచోట ప్రయాణం ఒక చోట

**చేతివాటం చూపుతున్న టీజీఎండిసి సిబ్బంది**



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**
ములుగు జిల్లా వాజేడు మండలంలో రాంపురం ఇసుక క్వారీకి ధర్మవరం గ్రామంలోని రైతుల రోడ్డు పై నుండి వెలుతున్న ఇసుక లారీల దానికి బదులుగా
టీజీఎండీసీ సిబ్బంది
లారీ నుండి 500 రూపాయాలు వసులు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదేమిటని ధర్మ వరం గ్రామప్రజలు అడుగగా, రెవెన్యూ సిబ్బందికి, భోజనాలు, రోడ్డు దుమ్ము లేకుండ్ వాటర్ ట్యాంక్ లకు గ్రామ పంచాయితిలకు వసూలు చేస్తున్నాం అని జవాబు ఇవ్వడం తో గ్రామ ప్రజలు విస్తూపోతున్నారు.

ఇలా అక్రమంగా వసూలు చేస్తున్న వారిపై తగిన కఠినచర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.

అదేవిధంగ, రాంపురం ఇసుక క్వారికి ధర్మవరం రైతుల రోడ్డ నుండి కాకుండా రాంపురం రోడ్డు నుండి వెళ్ళుటకు తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ధర్మవరం లో ఉన్న. జ పి హెచ్ ఎస్ స్కూల్ ఆవరణం నుండి ఈ ఇసుక లారీలు ప్రతిరోజు వందల కొద్ది తిరగటం వలన వాటి వెలువడే శబ్దల వలన హరన్ వల్ల విద్యర్థులు మరియు ఉపాధ్యాయులు నిత్యం ఇబ్బందులు పడుతన్నారు. కాబట్టి ఇట్టి విషయాలను దృష్టిలో ఉంచుకోమని తగిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం గ్రామ ప్రజలు తహసీల్దార్ ని కోరారు కార్యక్రమంలో గౌరారపు సర్వేశ్వరరావు, గౌరారపు చంద్రశేఖర్,గారముత్తేశ్వరా వు, గారా సత్య నారాయణ, ముతేబోయిన సత్యం, ముతేబోయిన నరేష్ బోల్లే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు ప్రెస్ క్లబ్ పై దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న బొడ్డుపల్లి రాజు(కేతేపల్లి) పై చర్యలు తీసుకోవాలి...




- కలెక్టర్,ఎస్పీ, డిపిఆర్ఓ కు ఫిర్యాదు చేసిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు...
- గతంలో ప్రభుత్వ పత్రిక విలేఖరిగా పనిచేసి అక్రమాలకు పాల్పడిన కేతేపల్లి రాజుపై ఆధారాలతో ఎస్పీకి అందజేసిన సభ్యులు...
- కేతేపల్లి రాజుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ,కలెక్టర్

**పెబ్బేరు మార్చి22 (సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో గత సంవత్సరం క్రితం ఓటింగ్ పద్ధతిలో గొడుగు బాల వర్ధన్ అను విలేకరిని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అందరి తీర్మానంతో ఎన్నుకోవడం జరిగింది.పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేసిన కేతేపల్లి రాజుపై చర్యలు తీసుకోవాలని,అలాగే అతనికి సహకరిస్తున్న కొందరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని,మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ రిజస్ట్రార్,తో మాట్లాడి అట్టి దొంగ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయించాలని గతంలో ప్రభుత్వ పత్రిక విలేఖరిగా పనిచేసి అక్రమాలకు పాల్పడిన కేతేపల్లి రాజుపై ఆధారాలతో..పెబ్బేరు జర్నలిస్టులు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,కి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు డీపీఆర్వో సీతారాములు,ని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకోవడం చట్టపరమైన నేరమని, ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న బొడ్డుపల్లి రాజు(కేతేపల్లి)పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ,కలెక్టర్ హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ మాట్లాడుతూ...బొడ్డుపల్లి రాజు(కేతేపల్లి) అనే వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం ఒక పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుతొ నకిలీ వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసి...ప్రెస్ క్లబ్ పేరుపై వాట్సప్ గ్రూప్ లు లోగోలు తయారు చేసుకుని, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గా కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.నిజమైన కమిటీ,ఇతర జర్నలిస్ట్ లను వారి అనుమతి లేకుండా యాడ్ చేసి వారికి మా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారు.మేము రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న ప్రెస్ క్లబ్ పెబ్బేరు పేరుతో మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,మా అనుమతి లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు.ప్రెస్ క్లబ్ ఈ విషయమై గురువారం మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఎలాంటి ప్రధానమైన పత్రికల్లో పని చేయకపోవడంతో తన ఉనికి పడిపోతుందని దురుద్దేశంతో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు తెలియజేయకుండా తన సొంతంగా ప్రెస్ క్లబ్ పెబ్బేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ తెలిపారు.

# దేశ అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ పాత్ర అభినందనీయం..

- ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్
- సముద్ర తీర ప్రాంతం ద్వారా వచ్చే సంఘవిద్రోహ శక్తులు/చట్టవ్యతిరేక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా సిఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ మరియు సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్..
- తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఒంగోలు నుండి ముందుకు సాగిన సిఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ..



**సీకే న్యూస్ ఒంగోలు మార్చి 22:**దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, సురక్షిత తీరం, తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేసేందుకే లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయం నుండి (సిఐఎస్ఎఫ్) సముద్ర తీర సైకిల్ ర్యాలీని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ మరియు సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ లు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడటంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సిఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయమునకు చేరుకుంది. జవాన్లకు పోలీసులు, ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు.జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ దేశం నలుమూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని, సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమన్నారు.దారి పొడవునా తీరంలో ఉన్న ప్రజలకు వీరు భద్రతపై అవగాహన కల్పిస్తూ మార్చి 7 న కొలకత్తా సమీప బక్కలి, వెస్ట్ బెంగాల్ నుంచి ఈ ర్యాలీ మొదలైందని మార్చి 31న కన్యాకుమారి చేరుకుంటుందన్నారు.సముద్రతీరా న్ని రక్షించడం సిఐఎస్ఎఫ్ ఒకరిదే బాధ్యత కాదని, ప్రజలందరి బాధ్యత కూడా ఉందన్నారు.ప్రజలను భాగస్వామ్యులుగా చేయాలనే ఉద్దేశంతో సిఐఎస్ఎఫ్ బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ 50 మందితో ఈ సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు.6,553 కిలోమీటర్ల ప్రయాణించి ఈనెల మార్చి 31వ తేదీకి కన్యాకుమారికి చేరుకుంటామన్నారు.సంఘ విద్రోహ శక్తులకు తీరప్రాంత గ్రామాల నుంచి చొరబాటులు ఉండకూడదని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గుజరాత్లోని వెస్ట్ కోస్టు లక్పత్ పోర్టు నుంచి 50 మంది,కొలకత్తా నుంచి 50 మంది సైకిలిస్టులు ఇరువైపుల నుంచి కన్యాకుమారి చేరుకుంటారన్నారు.ఇప్పటి వరకు 16 రోజులు సైకిల్ ర్యాలీ ద్వారా ప్రయాణించినట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీలో 14 మంది మహిళ జవాన్లులు కూడా ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఏ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు టౌన్ సీఐలు నాగరాజు, అజయ్ కుమార్, శ్రీనివాసులు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి,రమణారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు



**చౌటుప్పల్, సి కే న్యూస్ మార్చి 22, :**భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో గల హెూటల్ హైవే 9 లో భారత మాజీ భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ సడక్ యోజన పథకం ప్రవేశపెట్టినారని గుర్తు చేశారు.అటల్ జి మౌలిక వసతుల కల్పనలో తనదైన ముద్ర వేశారని, భారత్ ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన కృషి శ్లఘానీయం అన్నారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల భారత్ పలు విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని అటల్ జి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారని కొనియాడారు.దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి ,కాసుల వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్ ,బత్తుల జంగయ్య గౌడ్, చిలుకని మల్లేశం యాదవ్, పాలకూరల జంగయ్య గౌడ్,సాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, వనం ధనంజయ, పిల్ల బుచ్చయ్య,గోశిక పురుషోత్తం, కడవేరు పాండు,తడక సురేఖ, ఉడుగు విజయలక్ష్మి, చేకూరి వెంకటేశం, అమృతం దశరథ ,గోశిక బిక్షపతి, పర్నె శ్రీనివాస్ రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, బొల్లమోని మమత, పెద్ద గొని జంగయ్య ,బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య,శ్రీశైలం బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ, ఇటికల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మారెళ్ళ శ్రీ రామకృష్ణ జన్మదిన వేడుకలు





**తల్లాడ/ మార్చి/ 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత మల్లికార్జునరావు దంపతుల తనయుడు మారెళ్ళ శ్రీరామకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. శ్రీరామకృష్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జోసెఫ్, మారెళ్ల వెంకటయ్య,కోటేశ్వరరావు, బొంతు వేణు, రాకేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# వైసీపీని వీడే ప్రసక్తే లేదు

- ఎల్లో మీడియాలో తప్పుడు వార్తలు సిగ్గుచేటు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 22 :** నిజాయితీ, నిబద్ధత కలిగిన కోడిగుడ్ల శ్రీధర్ వైసిపి పార్టీ నీ వీడుతారని ఎల్లో మీడియాతో తప్పుడు వార్తలు రాయుంచకునే కుటిల రాజకీయాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఖండించారు. ఆయన వడదెబ్బకు గురికావడం తో శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ బృందం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం లో వైసీపీని దెబ్బతీయాలన్న దుర్బుద్ధితో వారి దగ్గర ఉన్న ఎల్లో మీడియాలో ఇటువంటి మంచి నాయకులను వైసిపి నుండి వీడుతున్నారని తప్పుడు ప్రచారాలు చేసి లబ్ధి పొందడానికి దిగజారుడు రాజకీయాలు చెయ్యడం హేయమైన చర్య అన్నారు. నేడు తమతో ఉన్న వారంతా వైసిపినీ నర నరాల్లో నింపుకున్నవారే ఉన్నారన్నారు. వీరుతోనే మళ్లీ దక్షిణలోనే మళ్లీ వైసీపీ జెండా పూర్వవైభం తీసుకువస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమలు 41వ వార్డులో ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గం చూపించారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కి పెద్దపేట వేస్తూ అందించిన సహకారంతో కొట్లాది రూపాయల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి నిర్మాణాలు చేశారనీ గుర్తు చేశారు. ఇటువంటి నిజాయితీ తో పనిచేసేవారిని డబ్బుతో కొనలేక తప్పుడు వార్తలతో వైసిపి నీడను కూడా లొంగ తీసుకోలేరన్నారు. కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ దంపతులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగనన్న హయంలోనే వాసుపల్లి గణేష్ కుమార్ సహకారంతో 41 వ వార్డు అభివృద్ధి చేయగలిగామని, ఇంకా పెండింగ్ లో ఉన్న వర్క్బ కూడా పూర్తి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే ముఖ్యంగా ఎల్లో మీడియాలో వచ్చిన వార్తలు పూర్తి అవాస్తమని, వాసుపల్లి గణేష్ కుమార్ వెంటే ఉంటూ వైసీపీ జెండా దక్షిణంలో మళ్ళీ అఖండ మెజార్టీతో ఎగురవేస్తామని చెప్పారు. కూటమి చేతకాని ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమం శూన్యమన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాలి రాష్ట్రం అభివృద్ధి కావాలన్నారు. ఊపిరి ఉన్నంతవరకు వైసిపి పార్టీని వీడే ప్రసక్తి లేదని కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ,
శ్రీధర్ దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,జిల్లా ఆర్ టీ ఐ అధ్యక్షులు వద్దది దిలీప్,జిల్లా సెక్రటరీ గురజాపు రవి,29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 35 వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనక రెడ్డి,39వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్,సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అరుగుల కృష్ణ కుమార్ రెడ్డి, రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు తదితరలు పాల్గొన్నారు.

# నాగార్జున సెంచరీ 'మనం'లా క్లాసిక్!



కింగ్ నాగార్జున 100వ చిత్రం చేరువలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కింగ్ సెంచరీపై చాలా మంది దర్శకులు కన్నేసారు. పూరి జగన్నాథ్, మోహన్ రాజా, తమిళ్ డైరెక్టర్ నవీన్ సహాపలువురు నాగార్జునకు స్టోరీలు వినిపించి రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అక్కినేని కాంపౌండ్ నుంచి తాజాగా వినిపిస్తోన్న మాట ఏంటి? అంటే నాగార్జున 100వ సినిమా విషయంలో పైన చెప్పబడిన దర్శకులు ఎవరూ కింగ్ విజన్ కి ఏమాత్రం సరిపోవడం లేదుట. నాగార్జున ఓ మంచి 'మనం' లాంటి క్లాసిక్ చిత్రంలో నటించాలని ఆశపడుతున్నారుట. అందులో కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా భాగమవ్వాలని...ఎవరు కథ వినిపించినా? తనతో పాటు వారసుల్ని కూడా భాగం అయ్యే కథ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ల్యాండ్ మార్క్ చిత్రం కెరీర్ లో ఏ నటుడైనా గొప్పగా మిగిలిపోవాలని కోరుకుంటారు. అందుకే నాగార్జున తన కుటుంబానికి బాగా కలిసొచ్చిన క్లాసిక్ స్టోరీతోనే వెళ్లాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీ అంతా లవర్ బోయ్ ఇమేజ్ ఉన్న నటులే. ఏఎన్నార్ నుంచి అఖిల్ వరకూ. మాస్ ఇమేజ్ కోసం ప్రయత్నించినా ప్రతీసారి వైఫల్యమే ఎదురైంది. అందుకే కింగ్ సెంచరీ విషయంలో ఓ క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది.మరి ఆ త్రయాన్ని కలపాలంటే కచ్చితంగా సీనియర్ అయితేనే పనవుతుంది. ఆ ఫ్యామిలీ తో మంచి బాండింగ్ కూడా కలిగి ఉండాలి. టాలీవుడ్ లో అలాంటి డైరెక్టర్లు ఎవ్వరూ లేరు. కాబట్టి మళ్లీ 'మనం' ఫేం విక్రమ్. కె. కుమార్ రంగంలోకి దిగాల్సిందే.




కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వ క నివాళి



హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది

## పిక్‌టాక్ : బెడ్‌పై అందంగా టైగర్ బ్యూటీ



'సేవ్ ది టైగర్స్' వెబ్ సిరీస్‌లో నటించిన దేవియాని శర్మ ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చేసిన సినిమాలు తక్కువే అయినా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ముఖ్యంగా స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపించే దేవియాని శర్మ సోషల్ మీడియాలో మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఎంతో మంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియా ద్వారా వచ్చిన గుర్తింపుతో సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ కెరీర్‌లో దూసుకు పోతున్నారు. కానీ ఈ అమ్మడు మాత్రం సేవ్ ది టైగర్స్‌తో పాటు పలు సినిమాల్లో నటించినప్పటికీ అదృష్టం కలిసి రావడం లేదు.

మెయిన్ హీరోయిన్‌గా అవకాశాలు రాకపోయినా క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసేందుకు దేవియాని శర్మ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. మరోసారి దేవియాని షేర్ చేసిన ఫోటోల కారణంగా నెట్టింట ఆమె గురించి చర్చ జరుగుతోంది. ఇంత అందంగా ఉన్న దేవియాని శర్మ ఇన్నాళ్లు ఎక్కడ పోయింది అంటూ కొందరు కామెంట్ చేస్తే, ఇండస్ట్రీలో ఉన్న ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే దేవియాని శర్మ మరింత అందంగా ఉందని, భవిష్యత్తులో అయినా ఈమెకు ఇండస్ట్రీలో గుర్తింపు దక్కాలని, ఈ అందంకు తగ్గ ఆఫర్లు దక్కాల్సిందే అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

సేవ్ ది టైగర్స్ సినిమాలో పద్ధతి అయిన శ్రీమతి పాత్రలో నటించిన దేవియాని శర్మ సోషల్ మీడియాలో మాత్రం ఒక అడుగు ముందుకు వేసి ఒకింత వేడి ఎక్కించే విధంగా పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. వెబ్ సిరీస్‌ల్లో బోల్డ్ పాత్రలకు ఈమె సరిగ్గా సెట్ అవుతుంది అని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం ఈమెకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇలాంటి ఫోటోలతో మళ్లీ మళ్లీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అయితే కచ్చితంగా

రాబోయే ఏడాది కాలంలో ఈమెకు పెద్ద ప్రాజెక్ట్‌ల్లో ఆఫర్ దక్కవచ్చు అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. దేవియాని శర్మ ప్రస్తుతం సోషల్ మీడియాలో హీట్ పెంచే విధంగా తెగ హడావిడి చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈమె షేర్ చేసే ఫోటోలు కనీసం చూపు తిప్పనివ్వడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈమె చూపించే అందం సినిమాల్లో లేదా వెబ్ సిరీస్‌లో చూపిస్తే కచ్చితంగా ఓ రేంజ్‌లో స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి. తద్వారా సినిమాకు లేదా వెబ్ సిరీస్‌కి మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈమె ఒక సినిమాలో నటించడంతో పాటు, వెబ్ సిరీస్‌కి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్క సూపర్ హిట్ పడితే కచ్చితంగా టాలీవుడ్‌లో పదేళ్ల పాటు కొనసాగే అంతటి అందం ఈమెది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈమె నటించేందుకు ప్రయత్నాలు చేస్తే మంచిది అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.